శ్రీ.

సరస్వత్యై నమః.

# మొయిలురాయబారము.

కాళిదాసకృత

మేఘసందేశమునకుఁ దెనుఁగు.

చర్ల గణపతిశాస్త్రి.

సర్వస్వామ్యసంకలితము.

ప్రతులు.
౧౦౦౦

వెల ౦-౮-౦

శ్రీ విద్వజ్జనమనోరంజనీ ముద్రాలయము,
పిఠాపురము.

ప్రణయిని
సుశీలకు

తీయనితేనె లాని రుచితీయన సుంతయు జాఱకుండఁ గ్రొం
దీయనిపూవుఁదేనియలు తెచ్చి యొసంగెడుతేఁటివోలె నే
నీయెడఁ గాళిదాసుకవీశునివాగమృతంబు గ్రోలి యా
తీయన సుంతయుం జెడనితీరున నీయఁగ సాహసించితిన్.

ఎంత తెంపరో యిది మఱియించి రనుచు
మనము మాత్రము మది సూరకొనుట యేల
అంత లంతలు కష్టంబు లందియున్నఁ
దుదకు నందఱ కమృతంబు దొరకె నాక్కా.

శ్రీనారాయణబుధు వి
జ్ఞానధురీణుని సమస్తశాస్త్రజ్ఞుఁ గవీ
శానుని జనకు గురుఁ దలఁచి
యా నసఁ దెలిఁగింతు రసమయసుకావ్యంబున్.

# మెయిలురాయబారము.

పూర్వకథనము.

తే. ఏదో యెపుడో కొలువులోఁ బ్రమాద మొకటి
సంభవించుటవలన యక్షాధిరాజు
"ప్రమద నెడఁబాసి యొకయేఁడు కుమిలిపోవఁ"
బాప మొకయక్షునికి ఘోరశాప మిచ్చె. ౧

క. శాపంబున మాహాత్మ్యం
బేపఱి యస్తంగమింప నెదలోఁ జింతల్
రేఁపఁగ వ్యాకులహృదయుం
డై పోయి యతండు కాలయాపన సేయన్. ౨

మ. స్త్రీమిత్రాంభస్సుల స్నానమాడి పతితో సీతామహాసాధ్వి ధ
న్యము గావించినచోట, స్నిగ్ధ మగుచ్ఛాయాపాదపశ్రేణి ద
ట్టముగా చల్లని నీడలం దనుపుచోటన్ రామగిర్యాశ్రమో
త్తమభూముల్ చెలువారు చోట నెటొయాతం డుండె వాసంబుగన్

తే. ప్రేమమయిఁ బాసి కుమిలి యాకాముకుండు
చివికి కృశియించి తనదుముంజేతినుండి
జాఱు బంగరుకడియంపు జాడయేనిఁ
దెలియకయె యెట్లొ యటఁ గొన్నినెలలు గడపి. ౪

మొయిలురాయబారము.

మ. ఒకనాఁ డాతఁడు సుందరప్రకృతివీక్షోన్మత్తుఁడై యుండ నం
తరవే యాషాఢముతొంటినాఁడు చటియన్ గాఁగింటిలో గ్రుచ్చి కొ
మ్ముకొనన్ డీకొన నాటితేజీనగణమ్ముం బోలె మేఘంబు కం
ట్లకుఁగట్టెన్ గనువర్ణనీయమయి యర్థాంగిన్ స్మృతిందెచ్చుచున్

మ. తలఁపుల్ రేఁపఁగ దానిముంగిటనె యాతం డెట్లొ నిల్చుండి య
శ్రులు పొంగన్ దిగమ్రింగి చాలవడి కోరో నేరొ ధ్యానించె; ము
బ్బులసొంపుల్ గన భోగియేని వికృతుల్ పొందంగఁ బ్రాణేశ్వరీ
గళబాహాపరిరంభదూరుఁడు ప్రియుల్ గాసిల్లుపా సైతివో! ౬

తే. శ్రావణము సమీపింపఁగ స్వవిరహార్తి
జీవితేశ్వరిహృదయంబు చివికిపోవు
నేమొ యని జీవదునిచేత క్షేమవార్త
యామె కాధారముగ వేగ నంపఁదలఁచి.

తే. కొన్ని నవనవలాడెడు కొండమల్లె
పువ్వులను భక్తితో నర్ఘ్యముగ నొసంగి
జలదునిఁ బ్రసన్నునిగఁ జూచి యలరి 'జలద!
స్వాగతమె నీ' కని కుశలప్రశ్న మడిగె. ౭

మ. జలవాయుద్యుతిధూమము ల్గలిసి పిల్చేల్ గట్టుమ ట్టేమి నం
దిల ధీమంతులచేతఁ బంపఁదగు సందేశంబు లేమంది వ
ద్దిలుబెంగన్ గ్రహియింపఁడే జలదుఁ గోరెన్; జేతనాచేతనం
బులఁ గామార్తులు పాపమెంతొ కృపణాత్ముల్గారె నైజంబుగన్.

తే. పుష్కలావర్తమేఘముల్ పొడమినట్టి
భువనవిదితవంశంబునఁ బుట్టినావు
మేఘ! కామరూపంబుతో మెలఁగుదువు నిన్ను
నెఱుఁగుదును నింద్రుని ప్రధానపురుషుఁడ వని. ౧౦

తే. దైవవశమున దూరబాంధవుఁడ నగుట
నిట్లు నిన్ను దైన్యముగ యాచింపవలసె
అధికునెడ యాచ్ఞ యది మేలు వ్యర్థ మయ్యు
నల్పునెడ మేలు కా దది సఫల మయ్యు. ౧౧

మ. పరితాపార్తుల కీవ దిక్కు ప్రభుతీవ్రక్రోధమే జీవితే
శ్వరినిన్ న న్నెడఁబాపెనయ్య ప్రియ కీసందేశ మందింప నీ
వరుగంగావలె యక్షశోభితము బాహ్యారామస్థితన్మహే
శ్వరచూడాశశిధౌతసౌధ మలకాపట్టంబు జీవప్రదా! ౧౨

మ. నెలవుల్వీడి ప్రియుల్ స్వకార్యవశతన్ దేశాంతరం బేఁగ వా
రలప్రాయంపువిలాసినుల్ విరహభారాక్రాంతలై ముంగురుల్
దొలఁగం బైకెగఁద్రోయుచు న్పయిఁ బడారుల్వేయుచు న్గాంచియా
శలుపుట్టం బ్రియులేఁగుదెంతురని యాశ్వాసింత్రు స్వాంతంబులన్

శా. గంగాతుంగతరంగఫేనవిపులాకాశంబునన్ ద్వద్విని
లాంగం బెంతయు నేత్రపర్వమయి యుండంగ న్విజృంభింప నే
వాంగీకారిత నన్నుఁ బోలుటనుఁ దస్వాధీనుఁడే కాక యు
న్నం, గ్రూరోరువియోగఖిన్నఁ బ్రియ నెన్నండే నుపేక్షింపనే!

4

మొయిలు రాయబారము.

మ. ఇదిగో మారుత మల్ల నల్ల ననుపై యేతెంచి ప్రేరేఁచుచు
న్నది; భద్రంబయి మత్తచాతక మిటన్ శ్రావ్యంబుగాఁ గూయుచు
న్నది; వైశ్లేషము గర్భధారణపు స్నేహం బెంచి హృద్యాంగ। ని
న్ను దివిన్ మాలలుగట్టి కొల్చుమిగులంగూర్మి న్బలాకాంగనల్.

మ. దినము ల్లెక్కలు పెట్టుకొంచు నెవు దేతెంచుంగదో మత్ప్రియుం
డని ప్రాణం బఱచేతఁ బట్టుకొని మద్భ్రాతృైకచిత్తాన జీ
వనమున్ వెళ్ళఁగఁ బుచ్చుమీ వదినె కన్పట్టుంజూమీ యామె మ
త్ప్రణయారాధిని యంచు నీకుఁ దెలుపున్ దద్దేహ దీనస్థితుల్.

తే. ప్రణయమయము మైనమదితలపునను కుసుమ
కోమలం బయ్యు విరహార్తిఁ గుమిలి ధాలి
పోక యుండఁ బ్రత్యాశ యన్ ముచికపట్టు
ఆఁపు నీక పేగఁ బోయిరావయ్య జలద। ౧౫

సీ. ఉష్ణాంశుదీధితి నుదుకెత్తి ప్రుగ్గెడు
జంతుసంతాపంబు చల్లఁబఱచి
కనరు బెండల నెండి గాసిఁబడుబాఱు
పట్టులు పచ్చికబయలుచేసి
అఖిల భూవలయంబు వ్యాపించి బైర్లెఱు
పుట్టగొడుగులతోఁ బొలుపు గూర్చి

మధుర గంభీరమై మద్దెల ఢిండిమ
        ధ్వనిఁ బోలె శ్రావ్యమై దనరునీదు
తే. సుఖములు విని మానససరోవరము చేర
నుత్సుకత రాజహంసము లొక్కటొకటె
తమ్మితేఁదూండ్లు దారిబత్తెమ్ము గాఁగ
నీకుఁ గైలాసగిరిదాఁక నాకవీథి
సాయ మగు; నొంటి వని యెంచకోయి జలద! ౧౮

మ. ఇదె సౌమిత్రము చిత్రకూట; మిది లోకైకార్చ్యశ్రీరామరా
ట్పదముల్ త్రొక్కినచోటు; నీనిఁ గనుఁగొంటా జేర్చి నేనింకఁబో
యెదనంచుా వెలవందిపీడ్కొనుసుమీ; యేఁ జేఁబనితాగల్పికొం
చుఁ దగాద్వద్విరహార్తి మైత్రిఁ బ్రకటించు న్వేఁడిబాష్పంబులా.

మ. పిదప న్వింధ్యపుగాని శ్రావ్యముగ మత్ప్రేమంపుసందేశ మం
బుదఃముమ్మందు భవత్ప్రయాణమునకుం బొల్పైనమార్గంబు దె
ల్పెద నాలింపుము; నేదటీల గిరుల న్విక్రాంతి పొందంగ వ
చ్చుఁ దటిన్స్రోతసులందునందుఁ గనిపించుం బ్రాగి పొమ్మచ్చటన్

మ. ఇదియేమీ పవనంబు శైలశిఖరం బెత్తెత్తి కొంపోవుచు
న్నదొ యంచు న్మొగ మెత్తి మేధలపయిం దన్ముగ్ధసిద్ధాంగనల్
బెదరుంజూపులఁ దక్కుటెక్కు లొలయ న్వీక్షింప నుత్సాహస
మ్మదిపై మేన్ పులకింప నుత్తరదిశామార్గంబుగాఁ బోవుమీ.

x

మొయిలురాయబారము.

తే. సరస నిచు[1]ళకవినుత మీస్థలిని నెగిరి
ఘన[2]శరామలరసమయఘుటన మునిఁగి
పరిహరింపుట మఱవకు పథమునందుఁ
గొరలుది[3]జ్నాగపృథు ధుజాక్షేపములను. ౨౨

మ. మెఱుఁగుంగెంపుల చిత్రవర్ణములసమ్మేళంబువోలె న్మనో
హరమై యింద్రధనుస్సు పుట్టకొనలన్ వ్యాళార్ష్యరత్నాలనుం
డీ రహిం బుట్టుచు నున్న దయ్యది భవన్నీలాంగమం దుండఁ గ్రొ
చ్చుఱ శోభింతు బలే! తల న్నెమిలిపింఛం బూనుకృష్ణుంబలెన్.

మ. రతపుంగన్బొమలం దొయారములు చిక్కన్లేని యా యుత్తమా
యితపుంగోలలు పల్లెటూరిసతు లెంతేఁ బొంగి దీనంపువీ
దకనుల్ చేటలయంత చేసుక యుదే ధ్యానంబుతో నీవె పం
టకు నాధార మటంచుఁ బ్రావెడ రమందాసక్తి నీరూపమున్.

తే. వారలపుమాయికపుఁజూపు స్వర్థపుచ్ఛ
కపుదై దున్నినపుడమి సుగంధ మొలల
మాల మనుక్షేత్రమునఁ గుర్సి మఱియుఁ గొంత
వెనుక కేఁగి యుత్తరముగ వెడలుమోయి. ౨౪

తే. తొలుచిచ్చార్పునీయుపకార మెంచి
యామ్రకూటాద్రి పథిగతాయాసు నిన్ను

1 నిచుళకవినుతము, నిచుళక=ప్రబ్బలిచెట్టు. నిచుళకవి=నిచుళుఁ డను కాళిదాసమిత్రము. 2 ఘనశర రాముల, ఘనతర అమల.
3. దిజ్నాగ=దిగ్గజములు. దిజ్నాగుఁడను కాళిదాసశత్రువు.

నెత్తిమీఁదఁ బెట్టుకొని మన్నించుఁజుమ్మి
యింటి కేతెంచునతఁడు నల్పుఁడేని మనుపు
నింత నటునంటిఘనునిమా టేమి చెప్ప. ౨౬

మ. పదుపొపండ్లపసిండిచాయలం వనీభాగంపు ధేమామిడుల్
పరివేష్టించిన శైలశృంగమునయుం ద్వస్నీంగాత్రంబు నుం
దరమై యొప్పఁగ దేవతామిథునముల్ తద్దృశ్యముం జూచి బా
పురె! లోలో స్మిత మొల్క నెంతు రెదలన్ భూదేవి గుబ్బంబులన్

మ. గిరికొస్గుబ్బమిటారిడోయపదువుల్ క్రీడింపఁ జెన్నొందు త
ద్గిరిపూవుంబొదరిండ్లఁ దాంలరప వెంతేఁ దొక్కి మక్షీవితే
శ్వరిమాట న్మఱవంగఁ జోదుపునుమీ ప్రాణాలతోఁ గార్య మి
త్తఱి యుంచెందము ముం దిఁకన్గలవు లే ద్రష్టవ్యముల్ చాలఁ గన్.

తే. అందు వర్షించి వేవేగ ముందు కేఁగి
మేనిపూఁతరేకలయేన్గుఁబోనివింధ్య
కాళ్లఁ బడి యెగుడుదిగుడుకటికరాళ్ల
దొరలి ట్రుటిమాలునర్మద నరయఁగలవు. ౨౯

తే. సీవానంగినటుల మాని సీవు మరలఁ
బొదివి నర్మద నేరేడుపొదల నాఁగి
మదపుటేనుఁగుమదములం బరిమళించు
నమలగండూషమధు విచ్చు నాని పొమ్ము

మొయిలు రాయబారము.

ఆధికదీసుని ననువంటియల్పుఁ గాక
కదలుపఁగలండె యనిలుండు ఘనని నిన్ను. ౨౦

మ. చిఱుచిప్పు ల్చిలికింప మ్రోల్ల చివురు ల్చేర్చున్ నగం బేచుచే
యెఱుపుంబచ్చనినీపకేసర మణు ల్వీక్షింపఁ గ్రొంబచ్చపై
క్లరువాణించునరంటిక్రొమ్మొకుళముల్ భక్షించి దగ్గాటపీ
సురభుల్ మూర్కొని లేళ్లు మందగతితో సూచింతు నీపోకడల్.

చ. చినుకు పడీపడం దుమికి చెంగి గుటుక్కున మ్రింగుచాతకా
ళిను గని దాహ్లు దీరినబలాకల బ్రేలిడి యొందు రెండు మూఁ
డని యెనుచుండ నీ పుణుము; పంత హటాత్తుగ సంభ్రమించి పై
కొను ప్రియురాం డ్రఁగౌఁగిటుల గ్రుక్కురు సిద్ధులు నీకు వేడ్కగా.

మ. హితుడాలి న్సతికింప నెంత త్వరగా నేఁగంగ నీ వెంచినన్
బ్రతికొండం గిరిమల్లెపూవలపులన్ మైమర్చి పుష్పాక్షసం
గతి మెత్తందన మొందుచాళ్లపయి మార్గాయాసిత న్సోలునీ
కతిపాతం బయి కాలయాపనము కాక న్మన దం చెంచెదన్.

తే. అయిన నొక్కింత త్వరఁ బూని యచటుగదలి
తెలిక నుంగ్రేవ నానందజలము లొలుక
నెగసి కేకల స్వాగతం బిడునెమిళ్ల
నెటులో వీడ్కొల్పి చనఁ బ్రయత్నింపుమయ్య. ౨౪

మార్గకథనము

సీ. మొగిలిపూఁబొత్తులఁ బుప్పొడిఁ దోఁటరంజిల్లుచున్
పసుపుతెల్పుగ మ్రుం దలంకరించు
రచ్చచెట్టులఁ గూండ్లు రచియించుకాకులు
కలసి యఱపుల నుత్సవము సేయుఁ
ఇండ్లగుత్తుల నల్లఁడాఱునే రెడుతోఁట
గానశక్తిఁ బండ్ల నర్ఘ్యంబు లిచ్చు
నీఘనతను జూచి యీర్ష్యచే దాయంద
లోకకొన్ని దినములే యుండు నవటి
తే. అవి దశార్ణదేశము లందు నరసికొనుము
వాని కట రాజధానియై వఱలుచుండు
విదిశ యనుపురి నీకుఁ గన్పింపఁగలదు
అది సమస్తదిగంతవిఖ్యాతమోయి. ౩౫
తే. కాముకత కర్హఫల మందుఁ గనెదు తెమ్మ
మెల్ల దరిఁ జేరి యలులుముల మేలుకొల్పి
వడఁకుఁదరఁగల బొమముడిపాటు చూపు
వేత్రవతి రసాస్యంబు చుంబింపు మెలమి. ౩౬
తే. జలదః నీసంగమంబునఁ బులకరించు
విదిశఆవరాలిజగిగుబ్బలింక మదరఁ
గడిమిచెట్లులు చిఱుమొగ్గ దొడిగి పొదువ
నెగడునీచైర్గిరియై నీకుఁ దగినవిడిది. ౩౭

మొయిలురాయబారము.

తే. రతిపరీమళఘుమఘుమల్ పయికిఁ బర్వఁ
గులుకు వెలయాంధ్ర బిగికౌఁగిటలఁ బెనంగు
నాగరులయౌవనవిజృంభణంబు దెలుపు
నందు సుందరకందరమందిరములు. ౩౮

తే. విడిసి యచటఁ గొండొకసేపు విశ్రమించి
యడవినదిగట్ల మొలచునుద్యానవనుల
గుబురుకొను మొల్లమొగ్గలకొనలపైని
మించి క్రొంజిన్కులం జిలికింపుమయ్య. ౩౯

తే. కొమరుఁజెక్కిళ్ల జాలు క్రొంజెమటఁదుడువ
గోళ్లరాపిళ్లఁ జెవిలోని నల్లఁగలువ
వాడిపోవ, నెండఁబడి పుష్పములు గోయు
జవ్వనులమోమున నొకింతవాయఁ బఱపి
పరిచయము పొంది మఱి ముందు కదుగుమోయి. ౪౦

మ. అయనం బుత్తరదిక్కు కేఁగుతఱిఁ జూడైతే నగుంగాని యు
జ్జయినీసౌధతలంబు లారయకమాత్రం బీవు పోఁబోకు; నీ
మెయి మించుల్ మిఱుమిట్లు గొల్పి మెఱయంటీతిల్లుపౌరాంగనా
నయనాపాంగవిలాసముల్ గనక యున్నన్ నీదుకం డ్లేటికిన్.

మ. కెరటంపుంబెనుఘోషలన్ మొరయుపక్షిశ్రేణి యొడ్డాణమై
నెరయన్ ధాత్రిలుటక్కుచెక్కునడలన్ నిర్వింధ్య పొక్కింటి సు

క్కరయం జూపుచు వచ్చుఁ దద్రసవిపిష్టాంగుండవై పొమ్ము వి
త్తరియొయ్యారమెముందెయౌ ప్రణయసల్లాపంబునెయ్యంద్రకున్

మ. ననసన్నం బగనీటిజాలు జడయై జార్వాఁ బైసుంది పం
డినచెట్లాకుల వ్రాలి తెల్లఁబఱుపన్ నిర్వింధ్య దేశాంకున్
జను నిన్నిత్తెడఁబాసి కార్శ్యమున నీసౌభాగ్యముం దెల్పు; మో
హనమూర్తీ!యొటు దానికార్శ్యమణఁగన్ యత్నంబుగావింతువో

తే. అంతట నవంతిపురముల కరుగు మచటఁ
గథలు చెప్పుటలో నేర్పు గలుగు గ్రామ
వృద్ధులు వచించుచుదయనన్నృపతికథల
నూఁకొనుచు నందె మఱచి కూర్చుండఁబోకు. ౪౪

తే. ఇపుడె చెప్పితినే యుజ్జయినిపురంబు
వెడలు మటకుఁ; బుణ్య మనుభవించి దివిని,
నేకొలందిపుణ్యముతో శేషింప భువికి
వచ్చువారికి నిర్మింపఁబడినకాంతి
మంతమగుఖండ మనఁగ సంపదల నలరు. ౪౫

మ. అట శిప్రానదిశీతలానిలుఁడు, దాయంచల్ రొదల్ సొంపుపెం
పటు హెచ్చింపుచు, వేగుజామున రతాయాసంబునన్ సోలి క్రాఁ
గిటఁ జొక్కుంజవరాండ్రయంగములపైఁ గెందమ్మితావుల్ హుటా
హుటిమైఁజిమ్ముచుఁ జాటువాక్యములనెయ్యుం డట్లుప్రార్థించెడిన్

**మొయిలురాయబారము.**

సీ. అచటనే యుండెడిది దలఁచి ప్రద్యోతుండు
నాటినబంగారుతాటితోఁపు
ఇదె సుమీ "నళగిరి" యేన్గు మత్తిలి కట్టుఁ
గంబము పెకలించి కవియుచోట్లు
అదిగొ వాసవదత్త యుదయనన్నృపుదరిన్
గాంధర్వకళ నేర్చినట్టిమహలు
ఇదె రాత్రిఁ బాఱిపోయెడువత్సరా జూడఁ
గొట్టినట్టిప్రహరిగోడయండ
తే. ధరణిపతిపుత్రి వాసవదత్త యనుప
రింప వత్సరా జేఁగిన దిచటనుండె
యనుచు నాగంతుబంధుల కచటిజనులు
చూపఁగల రవ్వి నీవును జూచిపొమ్ము. ౮౬
మ. కిటికీల్ వెల్వడుకేశధూపసురభుల్ క్రేళ్ళుట్టఁ బుష్టాంగవై
యటు బంధుండవు వచ్చినా వని నెమిళ్లందందు సౌధంబులన్
నటియింపన్ గని, పూవుఁబోండ్లనడలన్ లాక్షారసం బంటు న
చ్చటిమేడల్ పువుఁదావులం దనుప విశ్రాంతింపుమీ హాయిగన్.
మ. ఆయనంబందె పవిత్రమైనది త్రిలోకారాధ్య చండీశ్వరా
లయ మొందున్నది; దేవదర్శనము నల్పం బొమ్ము లేకున్నచో
నయథార్థం బగు జన్మ; యందుఁ బ్రమథుల్ స్వాధీశకంఠస్థకాం
తియె యేమో యిది యంచు నాదరముతో నిన్గాంతు రుత్కంఠులై

మార్గకథనము.

మ. ఆది పుణ్యస్థల మన్నసంగతియె యుల్లా యుండని మ్మంతె కా
దది సొంపైనది సుమ్ము గంధవతి నా నందొక్కయే యున్నఁద
య్యది చెంగల్వలతావి హాయి నిడ నొయ్యారుల్ జలక్రీడ లా
డుదు రాసౌరభమూనువాయువులఁ దొల్పున్నందునుద్యానముల్
తే. ఇపుడు కాకపోయిన మహాకవుడె ద్రైనఁ
దగ మహాకాలమున సంజదనుక నుండి
పూజలఁబి మంగళధ్వని పొల్కి మెల్ల
నుబిమి యుటుముల సాఫల్యపటుపునుమ్ము. ౫౧
మ. మొలనూల్గం జిఱుగజ్జె రోలి ఘలుఘల్ ప్రాయం బదాల్ మీటిన
త్రిలి, ముంజేజిగికెంపుఁగంకణపుఁగాంతిం దొల్పువింజామరల్
లలిమై వీచి నఖక్షతాలపయి మెల్లన్ సీవు తొల్చిన్ముకలన్
జిలుకన్ దంజిలి విన్నుముంత్రు గణికల్ నెయ్యంపువాల్చూపులన్
శా. సాయంకాలము పూజమైనపిదపన్ శంభుం దటన్ నృత్యమున్
జేయున్ దర్పుటపాళిఁ బట్టుకొని యందే సాంధ్యరాగారుణ
చ్ఛాయల్ నింపి గజార్ద్రచర్మవసనేచ్ఛన్ బాపి యామీఁదఁ ద
ద్భక్తిః యం దీశ్వరిప్రొక్కి భక్తి మెయిఁ గాళీదాసతం బొందుమీ.
క. శంభుని నృత్యంబు సమా
ప్తంబగుటకుఁ బ్రొద్దుపోవు బహుళా యారా
లంబుననే దీపము లా
ర్పంబడు నమకొందు రాజపథములయందున్. ౫౪

మొయిలు రాయబారము.

మ. సరిగా నప్పుడె కన్ను మిన్నుకనిపించన్ రానిచీఁకట్లఁ దాం
దరతోనొంటిగఁ బ్రావుఁబోండ్లుప్రియులిండ్లం జేరఁ జన్పుందు రే
మఱుదేమోసుమి గీటురాతిమెఱుఁగుంబంగారుసన్గీట్లఁబోల్
మెఱుపుందీవల మెల్లమెల్లఁగనె దారిం జూపి పంపింపుమీ.

తే. మార్గమునఁ గొంతెపని సేయ మనకుఁ దగదు
అంత సరదాయె యున్న నొక్కింత సేపు
కనులు మిఱుమిట్లు గొలిపి చీఁకట్లుగొలుపు
మంతియే కాని వర్షించి హడలిపోవ
నుఱుముకుసుమీ యనలె వాడు పిఱికివారు. ౨౬

తే. మెఱసి మెఱసి యలసిపోవుమెఱుపుఁజెలియ
తోడఁ బావురాల్ నిదురించుమేడకొణిగఁ
గడపి నిశఁ: బ్రొద్దుటనె పైకి వెడలుసుమ్మి
యొప్పుకొని మీఁద మిముబోంట్లు దప్పరు గదె. ౨౭

మ. ప్రణయుల్ వేరుపనేరకా, కుమిలి పాపం బేడ్చు పూఁబోండ్లను
న్ననిచెక్కిళ్లను జాలువాఱునుదురుంగన్నీళ్లు బోనొత్తుటల్;
కనుకన్ బద్మినిమోముఁదమ్మిపయిఁ జెల్వౌమంచుఁగన్నీటిజా
లు నణంపన్ రవి వచ్చు హస్తములకడ్డుకోకు కోపం బగున్.

తే. అంత గంభీరనదినిర్మలాంతరమున
సహజసుందర మగునీదుఛాయమూర్తి

పొందును బ్రవేళ; మటులౌట మోసగించి
కలువలంబోలి తగునా మెగంటుమీల
మెఱుఁగుఁదళ్కుఁజూపుల వ్యర్థపఱుపఁదగదు. ౨౯

ఉ. ప్రబ్బలిచెట్టుకొమ్మనునుఁదాఁకిని నీలపయోదకూలముం
గొబ్బున లాగి యానదిమనోహరమైనతటీనితంబమున్
అబ్బర మొప్పఁగాంచి యెటొ యాపయి కేఁగక తప్పదోయి; మే
లబ్బినయట్టిదిన్నెలయంగన సేరసికుంటు పీడెడున్. ౩౦

తే. కురియఁ జల్లారుభువితాపిఁ బరిమళించి
యడవిమేడికాయలు పండునట్టు సేసి
ఘ్రాణపుటఘుంకృతుల నొప్పి కరులు గ్రోలఁ
జరఁగుశీతానిలుఁడు దేవగిరికిఁ బోవ
నెంచునిను పీడి కాన్కల నింపుఁగూర్చు. ౩౧

మ. ప్రణతాశేషదివౌకసుం డగుకుమారస్వామి వాసంబు చే
సిన శైలం బది కామరూపివగదా జీమూత! పుష్పాత్మమూ
ర్తిని నీవప్పుడె దాల్చి స్కందుపయి వర్షింపందగుం జుమ్మి పా
వనగంగాలహరీజలార్ద్రములదివ్యామోదపుష్పమ్ములన్. ౩౨

తే. గుహుఁడు సామాన్యుఁ డని యనుకొందువేమొ
పాకవైరియంతటిభవ్యత్వభువు సేనఁ
గావ శశిమౌళి హుతభుజ్ముఖాన నిడిన
తేజ మది; దానిముం దర్కతేజ మెంత. ౩౩

మ. మెఱుఁగుంబంగరునీలివర్ణములు సమ్మేళించి గుంభ్రంబుగన్
మురువుం జూపెడునిద్దపున్నెమిలికన్నుల్ డాలు శర్వాణి చె
చ్చెర వానిన్సుతుమీఁది ప్రేమమునఁ దేజీయౌమయూరంబు క్రొం
బురి వంచున్దొవతేకు లుందుచెవులం బూన్చున్విలాసంబుగన్.

తే. పుష్పవర్షము కురిసి షణ్ముఖునిమీఁద,
గిరిగుహాలు ప్రతిధ్వను లీన నుఱిమి యుఱిమి
హరశిరశ్చంద్రికల నపాంగాళి మెఱసి
మించుస్కందుని నెమలి నాడించుమోయి. ౬౫

తే. స్కందు నర్చించి చనెడుమార్గమున నీకు
వీణఁ గొలువ సిద్ధమిథునముల్ వీణెలూని
యెదురువడి చిన్కు పడునన్న బెదరు గదుర
నొత్తగిలి వారు దారి నీయుదురు లెమ్ము. ౬౬

మ. అమలస్వాంతుఁడు రంతిదేవుఁడు మహాఖ్యాతిన్ గవాలంభయా
గము గావించినవేళ మయ్యదియె; రక్తంపున్నదుల్ పాఱి పూ
ర్వము, చర్మణ్వతిపేరితో నది యటం బ్రఖ్యాతమై యొప్పుటం
జుమి తత్పార్థివుకీర్తి యిప్పటికి నిల్చున్; దాని మన్నింపుమీ.

ఉ. నీలిహారంగురంగుసునునిగ్గులు దేఱెడుశౌరిమేని కం
దాలిడునీవు వంగుతఱి దవ్వుల కానదిజాలు సన్ననై
గ్రాలఁగ మధ్య నీలమణి గట్టినభూసతి యొంటిపేటము
త్యాలసరంబు పోల్కి సుర లయ్యది గాంతురు క్రిందిచూపులన్.

మార్గకథనము.

మ. అటు చర్మణ్వతి దాఁటినన్ దశపురీహర్మ్యాలు కాన్పించు; న
వ్వటఁ గన్నెప్పల నెత్తి సీలధవళచ్ఛాయల్ పిసాళింప ముం
దటికిన్ మీటినమల్లెపూ లొరయుతేంట్లన్ బోనికందోయిభ్రూ
నటనాచాతురి మీఁఱఁ జూచుసతులన్ రంజించి ముందేఁగుమా.

తే. వారిధరః సరస్వతి దృషద్వతియు ననెడు
నదులమధ్య బ్రహ్మావర్తనామదేశ
మలరు దేవనిర్మిత మౌచు; నందుఁ గాలు
మోపకయె పాయఁ జను మది పుణ్యభూమి.

మ. పటుసంరంభత నీవు నీరజములన్ వర్షంబు ముంచెత్తిన
ట్లటు గాండీవము కేలఁ బూని రిపురాడ్వక్త్రాంబులన్ బార్థుఁడం
తటివాఁ డాశుగవర్షముల్ వఱపియున్నాఁ డాకురుక్షేత్ర మ
చ్చటిదే; నేఁటికి నాఁటియుద్ధముల దృక్కార్ తోఁచు వీక్షింపుమీ

మ. తనతోపాటుగ నొక్కపాత్రమున మద్యం బానునర్ధాంగి లో
చనరోచిఃప్రతిబింబ మానవరసస్వాదుత్వ మెచ్చింపఁ గై
వెనయం జేసెడుమద్యపానమున కండే స్వస్తి వాక్రుచ్చినాఁ
డనఘుం డాబలరాముఁ డన్నవిషయం బాలింపవే యొప్పరున్

మ. మదిరాపాత్రకు స్వస్తిచెప్పి బలరామస్వామి బాంధవ్య మ
న్నది ప్రీల్పన్ గురుపాండవప్రధనమున్ వర్జించి సారస్వతం
బుదకంబందు మునింగి శుద్ధుఁ డయి నల్లోసౌమ్యుఁ స్నానంబు చే
యుదువేని శుద్ధుఁడవౌదుకృష్ణుఁడవెయయ్యున్వర్ణమాత్రంబునన్

మొయిలు రాయబారము.

సీ. శాపాగ్నిదగ్ధు లౌసగరాత్మజులు పోవ
స్వర్గంబునకు మెట్లవరుస గట్టి
కనుబొమ్మముడి వెట్టి గాంచుగౌరి సపత్నిఁ
దరఁగలనురుగులఁ బరిహసించి
శశి చేయి యందీయ సరసోర్మికరములన్
శివుజట్టు గ్రహియించి నెత్తికెక్కి
యజ్ఞవాటిని ముంచ నాపోశనముపట్టు
జహ్నువుచెవిఁ బునర్జన్మమెత్తి
తే. మహితఘనతరంగ గంగ హిమాద్రినుండి
బండచఱియలోయలఁ దొట్రుపాటుపడుచు
ధారలునాసొంపు "కనఖల" గిరికి నెదుట
నగపడును దానిఁ గని ధన్యుఁ డగుదువయ్య. ౬౩
ఉ. నీవు నగంబు వంగి సురవిష్ణుగలో స్ఫటికాచ్ఛనీర మై
రావరమట్లు గ్రోలఁగఁ దలంచినఁ ద్వత్ప్రతిబింబమూర్తి శో
భావహమై ప్రవాహమున నల్లనల్లన దోనికేఁగ స్రో
తోవహ పొశ్చెడున్ యమునతోడుత సంగమమొందెనోయనన్
మ. జగతీపావనతరంగ గంగప్రభవస్థానంబు శీతాద్రి నీ
కగపించున్ మునిముందె యందు గిరిపాదాసీనకస్తూరికా
మృగనాభిస్రుతచారుసౌరభము చెంతేనిన్ మనోజ్ఞంబు; లిం
పుగ శృంగంబులు మంచుదొంతరలఁ దెల్పల్పాటి చెన్నారెడున్

తే. దారుతామోదములఁ బథిశ్రమము వాపు
తన్నగేంద్రశృంగములఁ గూర్చున్ననీవు
చిమ్మ కోరాకుతెల్లనిశిఖనియెద్దు
శృంగముల నంటుబురద నాఁ జెలఁగఁగలవు. ౩౬

మ. అనిలోద్ఘట్టితదేవదారుతరుజాతాఖిలదావాగ్ని యో
ర్వనియట్టుల్ గిరిరాజు పీచుచమరీవాలంబులం గాల్చి య
ద్రిని బాధించెనయేని చల్లఁబడ వర్షింపందగుం జుమ్మి; స
జ్జనసంపత్తి విపన్నచేతనవిపచ్ఛాంత్యర్థకంబేగదా. ౩౭

మ. వడి సంరంభముతోడ దూఁకి శరభవ్రాతంబు లందుండి యేఁ
గెడుమత్తేభముఁబోనిసీపయికి లంఘించుంజుమా; కాని నీ
యురుగుల్ముందయిశృంగభంగమగుచేయౌ; నంతదట్టంబుగన్
వడగండ్లన్ బడమొత్తు; మల్పనయినన్ మన్నింపరాదట్టిచో. ౩౮

తే. అందుఁ గనెదు సిద్ధార్చితార్ధేందుమౌళి
పాదవిన్యాస మొకశిలావేదిమీఁద;
దాని కొనరింపు భక్తిఁ బ్రదక్షిణంబు;
భక్తిఁ గనుమాత్ర శాశ్వతప్రమథపదము
విమలులై గాంత్రు ప్రజ మేను విడచుపిదప. ౩౯

సీ. చిల్లులన్ గాలి పోసికొని శ్రావ్యంబుగ
వేణువులు శ్రుతులు వేయుచుండు

మొయిలురాయభారము.

గంధర్వకిన్నరీగణము హృద్యంబుగఁ
త్రిపురారిజయము కీర్తించుచుండు
అరవీకుజటనుండి యమలేందుకళ తోఁప
నటశేఖరుండు తాండవము సేయుఁ
బ్రకృతియంతయు స్తబ్ధభావంబు దనరారఁ
దరులసోలింతలన్ శిరములూఁపు

తే. దిశలు మార్మ్రోయ గుహలు ప్రతిధ్వనింప
మధురగంభీరముగ సుఖముదువమేని
మఱి మృదంగవాద్యము లేనికొఱఁత దీఱి
కృత్స్నమగు నటరాజసంగీతకంబు. ౭౦

మ. హిమవత్పర్వతదర్శనీయతలముల్ వీక్షించుచుంబోయి క్రౌం
చమునన్ భార్గవుఁ డాత్మకీర్తి దివి మించన్ జేయురంధ్రాన దే
హముఁ గుంచించుచుఁ జొఁపి యుత్తరముగన్ హంసంబులం
గూడి పోవుము శ్రీవామనమూర్తి యెత్తి బలిక్రొవ్వుం బాపు
వీలాంఘ్రిమనాన్. ౭౧

తే. సానువులకీళ్లపట్టులు సడలిపోవ
రావణుం డెత్తినట్టి కైలాసగిరిని
ముందునకుఁ బోయి యటఁ గనుగొందువీవు
దానియాతిథ్యమునకుఁ బాత్రమవు గమ్ము. ౭౨

మ. అలవేల్పుం బువుఁబోండ్లు సోయగపుటొయ్యారంబులం దిద్దుత
ళ్కులయద్దం బది; తెల్లఁదమ్మిగమినిగ్గుల్ వోలె దీపించుని
ర్మలశృంగంబులు నాకవీథి విరియం భాసిల్లుఁ దచ్ఛైల ము
జ్జ్వలదంతద్యుతిఁ ద్రోవవడ్డగిరిశస్వచ్ఛాట్టహాసం బనన్. ౮౩

తే. నున్నగా నూఱుకాటుకన్ బోని నీవు
అపుడె కోసినగజదంత మట్టు లలరు
భళియుఁ జేర ఱెప్పలు వ్రాల్ప కరయఁబడెదు
శ్యామలోత్తరీయముఁ దాల్చుహలియవోలె. ౮౪

మ. హరుఁడచ్చో ఫణికంకణంబొలిచి చేయందీయఁ దాఁ బూనియీ
శ్వరి కైలాసపుఁగేళిభూమి విహరింపన్ గాల్నడన్ వచ్చుచోఁ
ద్వరగా ముందుకుఁబోయి లోనిజలముల్ స్తంభింప నీమేని నం
తరువుల్ సేయుచు మెట్లుతీర్పు మతిరత్నంపుందటా లెక్కఁగన్.

తే. మెట్లదిండ్లుగ ముద్దులు గట్టినిన్ను
సమరతరుణులు వలయవజ్రముల గీఱి
కేరలుజల్లుల జలయంత్రగృహ మొనర్చి
యురుకుఁ జల్లార్చునిను వారు విడువరేని
యాటఁ దవిలినతఱిఁ జూచి యదలుముము. ౮౫

శా. హైమాంభోజవిరాజిమానసనరస్స్వచ్ఛాంబువుల్ గ్రోలి యు
ద్దామైరావతవక్త్రమందుఁ బ్రటి వస్త్రంబై విధంబించి నీ

మొయిలురాయబారము.

వామీఁదన్ సురభూజపల్లవదుకూలాగ్రంబు వాతంబులన్
మైమైఁ బావుచుఁ దన్నగేంద్రమున నానాక్రీడలం దేలుమీ. ౭౩

మ. చలువల్ చేసినచీర జాఱఁ బ్రియునుత్సంగంబునం దున్న చి
ల్కలకొల్కిం బలె గాంగపూరములు జాల్వాఱంగ భూభృత్తటిన్
జెలువారుం బురి యొందు; పండువుగ నీక్షింపంగలా వర్షియే
యలకాపట్టన మంచుఁ జెప్పకయె తెల్యంజేయుఁ దత్సౌధముల్.

తే. వర్షఋతువునఁ బురసౌధపంక్తి నిలిచి
నీలజలదాళి యంబుకణాలు రాల్ప
మంచిముత్యాలసరములు మలఁచి దిద్దు
ముంగురుల యొయారివలె నప్పురి దనర్పు. ౭౪

ఇది మార్గకథనము.

# మెయిలురాయబారము.

ప్రణయ సందేశము.

మ. మెఱపుందీవలఁ గాంత, లింద్రధనువున్ మేలైన చిత్రద్యు, లం
బరగంభీరమనోజ్ఞ ఘోషములన్ మద్దెళ్ల శ్రావ్యధ్వనుల్,
మెఱుఁగుంగెంపునగళ్ల నీళ్లఁ, దనువున్ మిన్నంటునంతస్తులన్
బురుడింపన్ దమలోనిచిత్రముల నిన్నుం బోలుఁ దత్సౌధముల్

మ. కురులన్ మొల్లపువుల్ రచించి, సిగలో గోరింటపూల్గ్రుచ్చి, లో
ధ్రరజం బద్దినమోము తెల్పు నెఱుపై రంజిల్ల, లీలాబ్జమున్
గరమందూఁపుచుఁ బాపటన్ గడిమిమొగ్గల్ గూర్చి కర్ణంబునన్
మురువా దిర్సెనపూవు వ్రేల విహరింతుర్ పూవుఁబోండ్లప్పురిన్.

సీ. ఇరులకుఁ దా వీక యెల్లరాత్రులఁ బండు
వెన్నెల లటఁ గనువిందు సేయు
పద్మినుల్ రాయంచ బార్లమేఖల లూని
మోముఁదమ్ముల విప్పి పొలుచు నెపుడు
మెడ లెత్తి కూయుచుం బెంపుడునెమిళులు
పురి విచ్చి నృత్యముల్ నెఱపు సతము
ఇపు దప్పు దనక పుష్పించుచెట్టులపయిన్
గండుఁదుమ్మెదలు గానములు సేయు

# మెయిలురాయబారము.

శ్రీ ౧౧య సంకేతము.

మ. మెఱపుందీవలఁ గాంత, లింద్రధనువున్ మేలైన చిత్రర్వు, లం
బరగంభీరమనోజ్ఞ మానుఱములన్ మద్దెళ్ల, క్రావ్యధ్వనుల్,
మెఱుఁగుంగెంపునగళ్లు నీళ్లఁ, దనువున్ మిన్నంటునంతస్తులన్
బురుడింపన్ దమలోవిచిత్రముల నిన్నుంబోలుఁ దత్సౌధముల్

మ. కురులన్ మొల్లపువుల్ రచించి, సిగలో గోరింటపూల్గుచ్చి, లో
ధ్రరజం బద్దినమోము తెల్పు నెఱుపై రంజిల్ల, లీలాబ్జమున్
గరమందూఁపుచుఁ బాపటన్ గడిమిమొగ్గల్ గూర్చి కర్ణంబునన్
మురువౌదిర్సెనపూవు ప్రేల విహరింతుర్ పూవుఁబోండ్లప్పురిన్.

సీ. ఇరులకుఁ దావీక యెల్లరాత్రులఁ బండు
వెన్నెల లటఁ గనువిందు సేయు
పద్మినుల్ రాయంచ బార్లమేఖల లూని
మోముఁదమ్ముల విప్పి పొలుచు నెపుడు
మెడ లెత్తి కూయుచుం బెంపుడునెమిళులు
పురి విచ్చి నృత్యముల్ నెఱపు సతము
ఇపు దప్పు దనక పుష్పించుచెట్లులపయిన్
గండుఁదుమ్మెదలు గానములు సేయు

మొయిలురాయబారము.

తే. మోదమునఁ గాక కన్నీరు పుట్ట దచట
మోహమునఁ గాక తాపంబు పొడమ దందు
బ్రణయకలహానఁ గాకెడఁబాటు లేదు
యౌవనమె గాక లే దొండు యక్షుల కట. ౩

చ. విరులు రచించినట్లు ప్రతిబింబితతారక లింపు గూర్ప నుం
దరశశికాంతసౌధములఁ దన్వులఁ గూడి గభీర మైననీ
యుఱుములఁ బోలుపుష్కరసముద్గతనాదము లాత్మలం గలం
ప, రతిఫలంబు కల్పతరుమద్యము గ్రోలుదు రందుఁ గాముకుల్

తే. విమలగంగాంబుశీతానిలములు గొలువఁ
గూలమందారతరువులు గొడుగుపట్ట
హైమసికతల మణి దాఁచి యక్షకన్య
లాడుదురు మోహపఱచు నందు సురల. ౪

మ. మొదటన్ నీవియ యూడ జాఱువలిసంపుం బట్టుపుట్టమ్ము నొం
దదనన్ ద్రేసుఁ జలించుచేతులఁ బ్రియుల్ లాగంగ బింబాధరల్
మది లజ్జన్ వెరవేది దీపముల నార్పన్ జల్లుకెంధూళి య
య్యది వ్యర్థం బయి రత్నదీపములు హాస్యం బాదు భాస్వద్ద్యుతిన్

శా. ఏడంతస్తులమేడ లెక్కి పవనుల్ ప్రేరేప లోఁ జొచ్చియున్
మేడల్ బొమ్మలఁ జిన్కులం దడిపి యెంతేఁ బాడు గావించి తో
డ్తోడన్ జిప్పిలికి రా స్వకృత్యముల కెంతో జంకి నిన్ బోల్పునుల్
తోడన్ నేర్పున ధూమరూపు గని పోదుర్ జాలమార్గంబులన్.

మ. మన మచ్ఛో క్షణ మొత్తగిల్ల విమలంబై చంద్రపాదాలు, చాం
దిని వ్రేలాడెడుచంద్రకాంతములపై నిన్ సోఁకి, ప్రేమన్నినున్
బ్రణయుల్ బాహుల గ్రుచ్చి కౌఁగిటుల సంధానింపఁ బుంఖానుపుం
ఖని వేసారునొయార్లమేనఁ జినుకుల్ చిల్కించి మోదంబిడున్.

ఉ. వీనులవిందుగా నటఁ గుబేరునికీర్తిని బాడుకిన్నరుల్
దో నరుదేర సంపదలతోఁ దులదూఁగెడుయక్ష లప్సర
స్త్రీనివహంబులం గలిసి స్వేచ్ఛగఁ జైత్రరథాఖ్యసుందరో
ద్యానమనోజ్ఞధామముల విహారము సల్పుచు నుందు రెప్పుడున్.

సీ. పొలుపారునీలంపుముంగురులందుండి
జాఱినమృదులమందారసుమము
భంగపల్లలపైని నలఁదినమైపూఁత
చిట్లుటన్ రాలినచిన్నిపొరలు
తెలవారఁ జెలివినచెవినుండి జాఱిన
జాళువాతామరపూలగములు
బిగిగుబ్బలపిక్కఁ దెగిపోయి బాటల
రాలినమంచిముత్యాలసరులు

తే. నడలయొయ్యారములఁ దొట్రుపడుచు వేగ
యామినులయందుఁ బ్రియులిండ్లకరుగుదెంచు
నచటియభిసారికాస్త్రీలయడుగుజాడ
మనకు సూర్యోదయంబున బ్రకటపఱచు. ౧౦

మ. అనలాశుండు కుబేరమిత్త్రుఁడుగదా యాతండె యం దున్నవాఁ
డని శీతిన్ మదనుండు వింట భ్రమరజ్యావల్లి సంధింపఁ డై
న, నమోఘంబుగఁ గామిలక్ష్యముల జాణల్ చిమ్ము భ్రూశంగపీ
డణనై పుణ్యమెయాయొయారసులెచర్చం జెట్టుఁ దళ్ళార్యముల్.

తే. కన్నుల కొయారములు నేర్చుఁ గలుగుమధువు
పట్టునలుపలు చిపురుటొంపములు పుపుల
నడుగులకుఁ బూయులత్తుక యఖిలభూష
లమరభూజమె యిచ్చు నాయార్ల కచట. ౧౨

శా. అందే యున్నది మాగృహంబు నృపహర్మ్యశ్రేణికి స్ఫూర్తిరా
నం, చూరాసకె చూతు వింద్రధనువంధాళొల్క మాతోరణం;
బందే కన్పడుఁ గన్నపుత్త్రునకె నాయుద్ధాంగి పోషించులే
మందారం; బది చేతికందుపుపుశాంపాలస్ మనోజ్ఞం బగున్.

తే. పెరటిపూఁదోఁట దిగుడుబావియు నొకంచు
గరుడపచ్చలనును మెట్లపరున నలరి
స్నిగ్ధవై డూర్యనాళాలఁ జెన్ను మీఱు
పసిఁడితామరమొగ్గలఁ బర్వియుండు. ౧౪

తే. అందు నీరంబులందు రాయంచ లెపుడు
కాఁపురం బుండి మఱి నిన్నుఁ గాంచి కూడఁ
బ్రక్క నున్నమానససరోవరము పేరు
తలఁచనైనఁ దలంపవ మొలమి నుండు. ౧౫

మ. అవు నన్నట్టులు నల్లడన్ మెఱుపుఁదీవందాలఁ జెన్నొందుని
న్నవలోకింపఁగ గుర్తు వచ్చె నటనే యాబాలికారంపుఁజే
రువ బంగారుబనంట్లు చుట్టుకొని నేత్రోల్లాసముం గూర్పఁ బొ
ల్పవుచుండున్ రుచిరేంద్రనీలశిఖరాఢ్యం బైనక్రీడాద్రియున్

తే. ఆమహీధ్రము మాకు విహారభూమి
యగుట నది యున్న నాప్రియ కధికప్రియము
నేను లేకుండఁ దానొర్తు దాని నరయు
నేమి వాటిల్లనో యని యెడఁద వెఱతు. ౧౭

సీ. ఆకేళిగిరియందె యగపడుఁ జక్కఁ దీ
ర్చినయెక్కయెత్తుగోరింటకంచె
కంచెలో నడుమనే గనిపించు విహరించు
మామాధవీలతామండపంబు
మండపద్వారాన నుండె దాపలివైపు
పువ్వుఁదావి వెదజల్లుపొగడచెట్టు
పొగడ కావలఁ బొల్చుఁ జిగురుఁజేతుల నూఁచి
పిలుచురక్తాశోకవృక్ష మొండు

తే. దోహదముచేర నెవుడు నాతోడిపాటు
పొగడచెట్టు నీసఖురాలిమోముమధువు.
ఆయశోకము వామపాదాభిఘాత
మభిలషించును వికసింప ననవరతము. ౧౮

మొయిలు రాయబారము.

తే. స్ఫటికపీఠము గలస్వర్ణవాసయష్టి
దనరు నావెట్టులకు మధ్య; దానిక్రింద
ముదిరిముదురని వెదురుఁగ్రొంబొదలమిసిమి
గరుడపచ్చలయొకచిన్నిఁదరఁగు గలదు. ౧౯

మ. కరరాజన్మణికంకణంబు లవి ఘల్ఘల్లంచు మ్రోయన్ మనో
హర మౌరాళములన్ లయానుగతి నాయర్థాంగి యాడింప భా
సురనృత్యంబులు సల్పుటర్థిఁ బమున్ మీమిత్రంబు తత్ప్రీతికో
పరి గూర్చుండి దినాంతమందునినునాహ్వానించు మాయద్రికిన్.

తే. ఈయభిజ్ఞానముల నెల్ల నోయి సాధు!
హృదిని నిడికొని మతి గుఱుతింపవలయుఁ
జెప్ప నుచితి మాద్వారసీమపయిని
సమరుఁజుమి శంఖపద్మచిత్రములు రెండు. ౨౧

తే. నేను లేనికతమున మానిలయ మిపుడు
నూత్నకళఁ గాంతిఁ బాసి యుండుట నిజమ్ము
పద్మినీబాంధవునకు నాపద ఘటిల్లఁ
బద్మము వికాస మొందనేర్వదుగదన్న. ౨౨

చ. అనువుగఁ గ్రిందికిం దిగుట కల్లన నేనుఁగుగున్నరూపమున్
గొని యలకేళిశైలపుమనోజ్ఞతటంబునఁ గూరుచుండి లే
మిణుఁగురుబారుతళ్కులనిమిన్కుల పోలిక సన్నసన్న కాం
తిని విలసిల్లుక్రొమ్మెఱుఁపుదృష్టి నిగుడ్పుము మేడలోనికిన్. ౨౩

ప్రణయసందేశము

సీ. సన్ననై చెన్నారు తిన్నని మేనికిఁ
బరువంపుఁ బ్రాయము వన్నె పెట్ట
మొనదేఱు తెల్లని నునుఁ బంటివరుసకు
బింబాధరోష్ఠంబు బెడఁగు నెఱప
నడయాడ జవ్వాడు పిడికెఁడు నడుమునకు
సుడిఁబోని పొక్కిలి సొంపు నింపఁ
గుచభారమున నుంత క్రుంగిన మేనికిఁ
గటిభార మది మందగతులు నేర్ప
తే. బెదరుచిఱులేడిచూపుల బెళుకు లొలుక
నవక మెదలని సకలసౌందర్య మొకెడఁ
జేర్చి కూర్చిన విధితొలిసృష్టి యనఁగ
నలరు నొకయింతి నామేఁద నరయఁగలవు. ౨౪
మ. అదె నా రెండవప్రాణ మన్న! చెలితో నైనన్ దగన్ మాటలా
డదు; నేనిట్టులు దూరదేశమున నుండన్ జిక్కువండోలె నొం
టిదియై బెంగను నీదినాల్ యుగము లట్లే పుచ్చుచున్ దిక్కులే
కది శేమంబునఁ దమ్మిలీపపలెనే యైయుండు నం చెంచెదన్.
మ. కనులన్ గాల్వలు గట్టనేడ్చుకతనన్ గందోయి పెల్లుబ్బి వె
చ్చనినిట్టూర్పుల గాలి సోఁకి యధరోష్ఠం బెంతొ వైవర్ణ్య మొం
ద, నిరాశన్ గయిబ్రాలు నెమ్మొగము పొంతన్ ముంగురుల్ వ్రేల న
ల్లనిమీఁదాటునఁ గాంతిఁ బాయు శశియట్లన్ దైన్యముం గొల్పెడిన్.

మ. హారుఁ బూజించుచునో వియోగమునఁ గార్శ్యంబొందునాదే
హామున్ , సరిగా భావనచే లిఖించుచునొ వాచామాధురుల్ మీ
ఱఁ బం. అరమందుండెడివారికిన్ గని రసజ్ఞా! “యార్యపు
త్రున్ మదిన్ , స్మరియింతే పతి కావ్య హీ”వనుచునో నాతస్వి
కన్పట్టెడిన్. ౭౮

తే. ప్రాణనాయక శాలయాపనము గాక
యతినిరాశఁ బాప మెద దైన్యమ్ము నొంది
నాదు పేర నంకిత మైననవ్యరచిత
మధురగేయములను బాడ మనసు గలిగి. ౭౯

ఉ. మాసినచీరపీఠకమె మత్ప్రియ యంకమునందు వీణియన్
దా నవరించి యత్రుపులనాహ్వసతంత్రుల నెట్లొ సారణన్
జేసి తనంతటన్ మునుపు చేసినమూర్ఛనసే పదేపదే
చేసియు పౌష్యః విస్మృతిని జెందుచు నైన సభంగనంబడున్.

మ. ఎదఁబా టంతము నొందఁ దర్శనసెలల్ హృద్యాంగి దైన్యం
బునన్. గడవన్ పై చినపూవు నెలపయిపెక్కంబెట్టుచుం గాని చే
ద్పుది మత్సంగపు మాదినుండి హృది నాస్వాదించుచుంగాని క
న్పడుఁబూఁబోండ్లకునింతెకాప్రియులెడంబాట్లన్ వినోదస్థితుల్.

మ. మన లేదో .పనిమీఁద నుండుట నెడంబాటంత బాధింపలే
దు; వినోదంబులు లేక సీనలి నికన్ దుఃఖాన నేమౌనొ యం

దవనిన్ వేసినపాస్పుపొంతకిటికీయం దీవు, నిద్రింప కుం
డి వగన్ గుండెదుసాధ్వి సంతసిల సందేశంబు లందింపుమీ.

తే. ప్రియ మనోవ్యాధిఁ గృశియించి విరహశయ్య
నొత్తగిలి మీలితాక్షియై యొక్కప్రక్క
మేను వాలిచి, యొకకళతోనె మిగిలి
తూరుపునఁ బోఁయుశశిరేఖ తీరు నెగడు. ౩౩

తే. ఏతపస్విని నాతోడ నిష్టరతుల
మునిఁగి తేలుచుఁ గడపెనో క్షణమువోలె
విరహదీర్ఘ ఘోనాతపస్వినిని నేఁడు
వాల్గు లగువేఁడికన్నీళ్లఁ గడపుచుండు. ౩౪

ఉ. తైలము వ్రాసికోనితంస్త్రాసముంలన్ బిరు నెక్కి చెక్కులన్
వ్రేలినముంగురుల్, చిపురువిచ్చుము నందినమోవి బీఁటలన్
దేలుచుఁ వేఁడియూర్పులకు నిట్టటు లల్లలనాడ, గాలికిన్
దూలినసిలిమబ్బునుపొంతర దాఁగుహిమాంశుఁ బోలెడిన్.

మ. చెలుపున్ బొందుట యేటిమాటయొకదా చిత్తంబు నిల్పంగ నె
ట్టులొ యుండున్ మదిఁ బొంగివచ్చువగ నెట్లో యాఁగుచున్,
బోని తే, కలలో నేనియు మత్సమాగమపుసౌఖ్యమ్ముల్ని
ద్రింపఁగన్, వలఁప స్స్రుతుల ముష్పి నిద్దురకు స్థానం బీవు
తన్నేత్రముల్. ౩౫

మొయిలురాయబారము.

తే. తెలుప సిగనుండి పువుదండ తీసివేసి
విరహ మందినతొలినాఁడె వేసినట్టి
వేణి సల్లన శాపాంతవేళ నేనె
గళితశోకుండనై విప్పవలయుఁ జుమ్మి. ౩౬

తే. పాప మావేణి సోఁకినస్ బాధ వొడముఁ
గురులు జడగట్టి యెచ్చుతగ్గులుగ నుండి
చెక్కుటుల వ్రాలఁ బొరిఁబొరిఁ దెలుపమిన్న
పెరిఁగిపోయిననునుగోళ్లకరముతోడ
దాని సెగఁద్రోయు సరి హృద్విదారకంబు. ౩౭

చ. అమృతముసోనఁ జల్లనిసుధాంశుకరంబులు జాలరంధ్రమా
ర్గముసొరఁబూర్వమైత్రినుముఖంబులు యుంతనె వెన్కమళ్లి శో
కముమెయినశ్రుపుల్ పొడముకన్నులుతెప్పలఁగప్పి రాంచ ద
భ్రము గలయాదిసంస్పృష్టలపద్మినిపోలె సుషుప్తిజాగ్రుతుల్.

మ. నగ లన్నింటిని బాప మాయబల యానాఁడేవిసర్జించి నె
వ్వగతోఁ బల్మఱుఁ బాన్పునస్ మృదుతనూవల్లిన్ బడన్ వైప రా
యుగరంగించేదుదృశ్యముం గని జలాశ్రుల్ రాల్ప కెట్లుండ నీ
కగుః నచ్చోఁగరుణాకువార్ద్రహృదయుండై కానివాఁ డుండునే.

తే. నీదుసఖురాలు నాపయినిలిపియున్న
స్నేహపరిపూర్ణహృదయంబు నెఱిఁగియుంట

నిటల సీతాళివిరహంపుఁగటికివెతల
నవిసి కల్యమై పోయిన దంధుఁ దలఁతు. ౪౦

తే. అంతియే కాని నేనింతయందగాఁడ
ననుచు వాఁగి నన్ స్తుతియించుకొనుట గాదు
ఇంత యెందుకు నీకు రవంతలోనె
యన్నఁ బ్రత్యక్షమగును నే నన్నదెల్ల. ౪౧

సీ. సహజ మౌక్తికఁగంటి స్వైరప్రసారమున్
ముంగురుల్ పైఁబడి క్రుంగఁడీయు
ఏనాఁడు పెట్టెనో కానికాటుక, నిగ్గు
రవ్వంత లేక నేత్రంబు లారయుఁ
గండోయి నిముడక కన్నీటివెల్లువల్
చెక్కిళ్లపైని జాలీకలుగట్టు
మధుపానమును జేయు మానివేయుటఁజేసి
భ్రూవిలాసలస్మృతి మునుపె పోవుఁ

తే. గడఁగి నీవేఁగ శుభసూచకముగ నదరి
లోలహారిణాక్షిరమణీయలోచనంబు
ఎగిరిపడుచుఁబులకంశోభ మెనసి మేదలు
కలువసొంపు నింపునటంచుఁ దలఁతు మదిని. ౪౨

శా. రంభాస్తంభమువోలె నున్ననయి గౌరంబైన యే దాళోదన్
సంభోగాంతమునందు నేను వినుక న్మర్మత్వముం గాంచె నేఁ

దంభోదా! యది మన్నుఖక్షతపుఁజిహ్నాల్ లేక తత్పూర్వమి
త్రుంటౌముత్యపుఁగ్రోవ నై పగిది జాఱన్ వచ్చు నీరాకకున్.

ఉ. ఆసమయంబునం బ్రియుకు నల్లనఁ జల్లఁగ నిద్రపట్టుచో
నోసఖి! యొక్కఁడా ముఖముకుండఁగ నోపికపట్టు మన్న! యె
న్లో సరె స్వప్నమందుఁ బ్రణయుండను నేను లభింప గ్రుచ్చి తో
స్తో సతి కౌఁగిటం బెనఁచుదోర్లత కంఠము జాఱుకుండుతన్. ౪౪

మ. మఱినీచిన్నెలు చిక్కఁ జల్ల నగుకమ్మందెమ్మెరన్ జీవితే
శ్వరి తెల్వొంగని జాతిమొగ్గగమితోపా టూఱడిల్లన్ గనుల్
మిఱుమిట్లుల్ గొనకుండ నీమెఱుపుఁజేడెన్ దాఁచి వాతాయనాం
తరమం దుండి వచింపు తొట్రుపడకన్ గంభీరగర్జోక్తులన్.

శా. నీయాత్మేశుని నేను గూర్మిసఖుఁడన్ మేఘుండఁ గళ్యాణి! నే
నీయాత్మన్ ధరియించి త్వత్ప్రియునిసందేశంబులం దెచ్చితిన్
జాయావేణిని విప్పఁగోరి పథిఁ గష్టంబొందుపాంథావళిన్
స్వీయస్నిగ్ధగభీర మానుఖములన్ బ్రేరేచుచు న్నాపనుల్. ౪౫

మ. ఇది చెప్పంగనె మోము నెత్తి హనుమన్ వీక్షించుసీతంబలెన్
హృదయోత్కంఠ యొకింతగాంతిల నినున్ వీక్షించి మన్నించి నె
మ్మది శ్రద్ధన్ విను నీవచించినది సౌమ్యా! సత్సఖానీతమౌ
హృదయేశప్రియవార్త సంగమము తేమితగ్గునే కాంతలన్.

శా. ఆయుష్మంతుఁడ! నాకు సాయపడు పుణ్యంబౌను నామాటగా
నాయర్థాంగికిఁ జెప్పు "నీసహచరుం డా రామగిర్యాశ్రమ

చ్ఛాయన్ భద్రమయుండివేఱువడునీసౌఖ్యంబెప్పచ్చించు;"ముం
దే యద్గందగువార్త యుంతెగద నిర్హేతువ్యథాభిన్నులన్. ౪౮

మ. హతదైవంబనియా(పమాయ(డయి నీయంగంబుచిక్కంగ( జి
క్కి, తపింపన్ దపియుంది, యశ్రుజలదీర్ఘస్ముగ్గ(గన్నీట ము
గ్గి,తమిన్ వెంగ గొసంగవెంగగొసుచున్,నిట్టూర్పునిట్టూర్చి,సం
తతసంకల్పములన్ భవత్స్మృతి త్వదంతర్లీను( డౌ సోదరీ! ౪౯

తే. మోముముద్దిడునాశ నీలో(టులెదుట(
జెవి రహస్య మాడునెపొస( గవియవచ్చు
నీప్రియుడు నే(డు మాటాడ నిన్ను( జూడ
నో(చుకొనక యుత్కంఠతో నుడివె నిట్లు. ౫౦

ఉ. తిన్ననిమేను ప్రేంకణపు(డీవెల(, జూపులు జక్కఁదేదనున్
గన్నుల, మోముసౌరు విషనంద(,సుడుల్ శశిపింఛసంతతిన్,
జెన్నగు భ్రూవిలాసములు చిన్నితరంగిణిపీచిమాలలం
దున్నటు లెంతు(గాని కట! యెక్కడనీసరి(జూడ(జుందిరో!.

చ. ప్రణయమునందు సల్గినటు వ్రాసి శిలన్ నిను గైరికాదులన్,
నను భవదంఘ్రులందు( బడినట్లు లిఖింప( దలంచునంతలో(
గను(గవ( బొంగునశ్రువులు కన్నుల నా(గి లిఖింపనీవు జ
వ్వని! మనసంగమంబుశిలపైన [illegible]పఁడుక్రూరదైవమున్.

మ. కలలంగాంచుచు నెట్లొ నీవు దొరకన్ గాఢంబుగా గ్రుచ్చి కౌఁ
గిలిలోఁ జేర్చుట కుత్తమాకసమునన్. గేలీబాఁపునన్గాంచి మి

క్రాలి జారిన్ వనదేవతల్ వలువలున్ విన్నాత్మలై ముత్యమం
తలు గన్నీళ్లు చిగుళ్లపై విడువరుండన్ నిల్వలేరే సుమా. ౨౩
తే. పవనములు దేవదారుపల్లవపుటాల
విప్పి తత్క్షీరముల సురభిలి సుశీల!
హిమనగమునుండి యిటురాఁగ హృదిని జేర్తు
మునుపు నీమేని నవి సోకఁబోలు ననుచు. ౨౪
చ. జలములు చిక్కనట్టిబుని చాడ్పునఁ దావులుగ్రుమ్మరించి ము
ద్దులొలుకునీదుమోమునకు దూరుఁడనై కృశియించుచున్నన
న్నలఁచు స్మరుండు; వేనవిచనన్ గటః యెండలులేక కార్మొయి
ళ్లలు నలుదిక్కు గ్రమ్మఁబవళుల్ ప్రియః యెట్టులనేగుఁజెప్పుమా.
మ. ఎటు దీర్ఘం బగుయామినుల్ క్షణములో నేనాఁడు వెళ్లింతునో
యెటు సంతాపము మందమందమయి రో జెల్లప్పు డౌనందు, నో
చటులాక్షీ! యిటు దుర్లభంబు లగువాంఛల్ చిత్తమున్ వేఁప న
క్కటఁ యేదిక్కును లేక గ్రుగ్గుదు వియోగాత్యుష్ణగాఢవ్యథన్.
శా. ఎన్నో యూహలు పెట్టుకొంచు నను నేనేదాల్చియున్నాఁడఁ గా
వన్ నీవున్ దిగు లొందఁబోకుము కదున్ గళ్యాణి యెవ్వానికే
నెన్నన్ దుఃఖముగాని సౌఖ్యమునుగానీ యొక్కటే వచ్చుటన్
గన్నామా; స్థితి పైకిఁ గ్రిందికిఁ జనున్ జక్రంపుఁబట్టావలెన్.
మ. చిలు వన్పాన్పున శౌరి మేల్కొనెడురోజే నాదుశాపాంత, మీ
నెలలన్ నాల్గిటిఁ గండ్లుమూసికొనుచున్ నీ వెట్లొ వెళ్లింపుమా

త్మల రేఁపన్ విరహాంబునం దలముతత్తద్వాంఛలన్ శారదో
జ్జ్వల పూర్ణాత్రులఁ బండువెన్నెలలో సాగింత మిచ్ఛాగతిన్.

చ. ఇదియు వచించెఁ. "బాసపునసీపువెసంగొని నాఁడునామెదన్,
నిదురను జెంది యుల్కిపడి నిన్నెఱ నేర్పుచు నేదొయందు శే
వఁదఱచి తల్పి నిన్నడుగ «స్వప్నములో కళ! నీ వాకర్తుకన్
గదియుటగంటి" నంచు మది నవ్వుచునన్నది జ్ఞప్తియున్నదే."

శా. నే నేమం బని నీ వెఱుంగుటకుఁగా నీయానవాల్ సెప్పితిన్
వీనమ్ముమ్మన్ జను లాడుమాట విని మద్విశ్వాసమున్ వీడఁబో
కే సాక్షిః విరహాంబునం బ్రణయముల్ క్షీణించు నంద్రేమొ కా
నీ సిద్ధింపమి నిష్టవస్తువుపయిన్ ప్రేమంబె వర్ధిల్లెడున్. ౬౦

చ. మొదటివియోగవేదనలు ముంపఁగ నుస్సహాచింతఁ జిక్కమీ
వదినెను నూఱడించి యటు, భర్గప్రపుష్కలకూటశైలమున్
వదలుచు గుర్తుతోడఁ బ్రియవాక్సుధ వేగాని వేసఁగాముననొ
ద్రిదిలెడుమల్లెపూవువలె ప్రేలిననామెయి గూడ నిల్పవే. ౬౧

మ. మఱుమాటాడకయొప్పుకొంటిగద సౌమ్యా!బంధుకృత్యంబు,క్ర
మ్మఱ మార్చల్కినమాత్ర ధీరుఁడవుగా మన్నింపఁగాఁబోను గ్ర
చ్చఱ యాచించినచాతకంబులకు నిశ్శబ్దంబ నీరీయవో
మఱి వాంఛల్సమకూర్చు లేసఖులెదం బ్రత్యుక్తిమీకోంట్లకున్.

వెంకయలుపాయుపారము.

మ. ఆరయన్ యుక్తముగాకపోయినమనిన్ బ్రార్థించునాపై సుహృ
ద్వర! స్నేహంబునఁగానియీవిరహబాధల్ గాంచియుంగానియీ
వరమున్ దీర్చి చరింపు తొల్కరిసిరిన్ వర్ధిల్లి యిష్టసతితోన్;
మెఱుపుంగాంతవియోగ మొక్క క్షణమేన్ లేకుండుతన్ నావలెన్.

ఇది ప్రణయసందేశము

సంపూర్ణము.